క్లుప్తంగా

ఆర్టీసీలో శ్రీశైల దర్శనానికి టిక్కెట్లు

మదనపల్లె సిటీ: ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైలం మల్లేశ్వర స్వామి దర్శనానికి టిక్కెట్లు ఇవ్వనున్నట్లు స్థానిక ఆర్టీసీ డిపో–2 మేనేజర్ ఆర్‌సీ నిరంజన్ తెలిపారు. అతిశ్రీఘ దర్శనంకు రూ.300, సర్వ దర్శనంకు రూ.500, శ్రీఘ దర్శనంకు రూ.150 చెల్లించి టిక్కెట్లు తీసుకోవచ్చునన్నారు. వచ్చే నెల 2 నుంచి డిపోలోని ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్‌లో టిక్కెట్లు పొందవచ్చునన్నారు. దర్శనం టిక్కెట్లు ముందుగానే బుక్ చేసుకోవడం వల్ల స్వామి దర్శనం సులభం చేసుకోవచ్చునన్నారు. డిపో నుంచి శ్రీశైలానికి ప్రతి రోజు సాయంత్రం 3.30 గంటలకు బయలు దేరుతుందన్నారు. భక్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఏఆర్‌టీ సెంటర్ తనిఖీ

మదనపల్లె: స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న ఏఆర్‌టీ సెంటర్‌ను నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ కన్సలెంట్ డాక్టర్ శివరామకృష్ణన్ తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యసేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మందుల స్టాకు సకాలంలోఅందుతున్నాయా లేదా అని ప్రశ్నించారు. పేషంట్ల నమోదు ఆన్‌లైన్ వివరాలు పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పేషంట్లకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఎక్కువ పరీక్షలు జరిగేలా అవగాహన పెంచాలన్నారు. కార్యక్రమంలో ఏఆర్‌టీ, ఐసిటీసీ సిబ్బంది పురుషోత్తం,హారతి, లీల, భరత్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్టపై ట్రాక్టర్ బోల్తా

పెద్దతిప్పసముద్రం: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే అతి పెద్ద చెరువుగా పేరు గాంచిన పీటీఎం తిప్పరాయ చెరువు కట్టపై మంగళవారం ట్రాక్టర్ బోల్తా పడింది. ఇటుక బట్టీల కోసం మట్టిని తరలిస్తుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ అదుపు తప్పడంతో డ్రైవర్ అరుణ్‌కుమార్ భయపడి కిందకు దూకడంతో స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. కట్టపైనే ట్రాక్టర్, ట్రాలీ బోల్తా పడింది. కట్టకు అటు నీటితో నిండుకున్న చెరువు, ఇటు వైపు లోతుగా ఉన్న ఆయకట్ట దిగవ భాగం ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పిందని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

20 లీటర్ల సారా స్వాధీనం

పీలేరు రూరల్ : మండలంలో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్ట్ చేసినట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ వై. గురుప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని జాండ్ల పంచాయతీ ఆవులయ్యగారిపల్లెలో సారా కలిగి ఉండగా జనార్దన్‌ను అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడిలో సెబ్ సిబ్బంది రాఘవయ్య, యోగానంద్, సుధాకర్, లోకేష్ పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయానికి విరాళం

పీలేరు రూరల్ : పట్టణంలోని జి.వి. చంద్రశేఖర్‌రెడ్డి నగర్‌లోని శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి విశ్రాంత ఎంఈఓ కె.ఆర్. వెంకటరెడ్డి రూ. 25 వేలు విరాళం ఇచ్చారు. మంగళవారం ఆ విరాళాన్ని డాక్టర్ రవిశంకర్‌రెడ్డి ఆలయ మేనేజర్ పూర్ణ చంద్రరావుకు అందజేశారు. ఆలయంలో నిత్యం అర్చన నిర్వహించడానికి విరాళం అందజేసినట్లు తెలిపారు.

ఇతర రాష్ట్రాల టమాట దిగుమతి వద్దు

ములకలచెరువు: ఇతర రాష్ట్రాల నుంచి టమాటలను మార్కెట్ యార్డులోకి దిగుమతి చేయవద్దని మండీ యజమానులకు యార్డు కార్యదర్శి జగదీష్ ఆదేశించారు. మంగళవారం ఆయన యార్డులోని టమాట మండీలను తనిఖీ చేశారు. బయటి రాష్ట్రాల నుంచి టమాట లోడుతో వచ్చిన రెండు వాహనాలను వెనక్కి పంపివేశారు. బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన కాయలను కొనుగోలు చేస్తే చర్యలు తప్పవని మండీ యజమానులకు కార్యదర్శి హెచ్చరించారు.

వలసపల్లెలో ఆక్రమణల తొలగింపు

మదనపల్లె : మండలంలోని వలసపల్లె పంచాయతీ పరిధిలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థల ఆక్రమణలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ఇచ్చిన అర్జీతో ఆక్రమణల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు మంగళవారం ఉదయం వలసపల్లె పంచాయతీలోని ఆక్రమణ స్థలానికి చేరుకుని నిర్మించిన షెడ్‌ను జేసీబీతో తొలగించారు. రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ సీకే.శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. ప్రభుత్వస్థలాలను కొనుగోలు చేసినా, ఆక్రమణలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

పీలేరు : విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలని ఎంఈఓ బాలాజీ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6, 7, 8వ తరగతలకు బోధించే తెలుగు, ఇంగ్లిషు, గణితం, విజ్ఞాన శాస్త్రం, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

వాల్మీకిపురం : బాలికలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని అన్నమయ్య జిల్లా పంచాయితీ అధికారి, జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ అధికారి ధనలక్ష్మీ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాల ఆవరణంలో బాలికను చదివిద్దాం.. బాలికను రక్షిద్దాం అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోవడం పట్ల నష్టాలు కలుగుతాయన్నారు. నేటి పోటీ ప్రపంచంలో బాలికలు చదువుకోవడం అత్యంత అవసరమన్నారు. సమాజంలో ఏ విషయాలను తెలుసుకోవాలన్న అది విద్యతోనే సాధ్యమన్నారు. విద్య ప్రాముఖ్యతను బాలికలకు వివరించారు. బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ఆత్యాచారాలను అడ్డుకోవాల్సి ఉందని వివరించారు. బాలికలకు ఏదైనా ఆపద సంభవిస్తే తక్షణమే టోల్‌ఫ్రీ నెంబర్లను సంప్రదించి ఆపద సమయంలో రక్షణ పొందాలని సూచించారు. సమావేశంలో సీడీపీఓ భారతి, ఏసీడీపీఓ క్రిష్ణమంజరి, హెచ్‌ఎం శ్రీదేవి పాల్గొన్నారు.



వాల్మీకిపురం : మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ అధికారి ధనలక్ష్మీ



మదనపల్లె సిటీ: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి

నేటి బాలికలే ఇంటింటా మణి దీపాలు

తంబళ్లపల్లె: నేటి బాలికలే ఇంటింటా మణిదీపాలుగా వెలుగులు నింపుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్వేత అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కిషోర్ బాలికలకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పౌష్టికాహారం విలువలు , బాల్య వివాహాలు అడ్డుకునే చర్యలు, దిశాయాప్, సైబర్ నేరాల నివారణ అంశాలపై బాలికలకు తెలియజేశారు. కస్తూర్బా, మోడల్ స్కూల్, అన్ని ఉన్నత పాఠశాలల్లో బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఏఎస్‌ఎంలు పాల్గొన్నారు.

మదనపల్లె సిటీ: ప్రభుత్వం బాలిక విద్యకు పెద్ద పీట వేస్తోందని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. మంగళవారం స్థానిక కాలేజీలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆడిపిల్లల చదువు భావితరాలకు భవిష్యత్తున్నారు. బాల్య వివాహాల చేయాలని చూస్తే వారి సమాచారం చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి అందివ్వాలన్నారు. కుటుంబంలో మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను చూడాలన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అమ్మాయిలు విద్య, ఉద్యోగ, రాజకీయంతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వనజ, విష్ణుప్రియ, ఖాజావల్లి, నమ్రత, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక చంద్రకాలనీలోని గురుకుల పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఐసీడీఎస్ పీఓ సుజాత మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ప్రభుత్వం బాలికలకు అన్ని విషయాల్లో సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సూపర్‌వైజర్ అమరజ్యోతి, సుగుణ, చంద్రకాంత తదితరులు పాల్గొన్నారు.

రామసముద్రం:

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిన్నిపల్లి సమీపంలో ఉన్న కస్తూర్బా పాఠశాల, చెంబకూరు, అరికెల, కెసి.పల్లి ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ హేమలత హాజరయ్యారు. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల చదువుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతోందన్నారు. బాగా చదువుకుని విద్యావంతులు కావాలన్నారు. గతంలో కేజీబీవీలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయురాలు ఇందిర ఇంగ్లీష్ డిక్షనరీలు ఎంఈవో చేతులు మీదుగా అందజేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలిలో మానవహారం చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రమాదేవి, సుగుణ, కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

పీలేరు రూరల్ : బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు స్వర్ణ, స్వరూప, అక్కయమ్మ, ఉమా అన్నారు. మంగళవారం స్థానిక చిత్తూరు రోడ్డు మార్గంలో అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వారు మాట్లాడుతూ విద్య, ఆరోగ్య రంగాల్లో బాలికలు మరింత చురుగ్గా ఉండాలన్నారు. బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, పోషకాహారం, సామాజిక ఎదుగుల తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీఎంఎస్‌కేలు సరిత, కవిత, అంగన్‌వాడీ కార్యకర్తలు భూదేవి, ధనలక్ష్మీ, వసంతమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను కాపాడుకుందాం

కేవీపల్లె : ఆడపిల్లలన కాపాడుకుందామని వక్తలు అన్నారు. అన్నారు. మంగళవారం మండలంలోని గర్నిమిట్ట పీహెచ్ వైద్యాధికారులు డాక్టర్ శ్యామల, డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో, సీకేఆర్‌పల్లె, కేవీపల్లె, గ్యారంపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, శాంత, సర్తాజ్ ఆధ్వర్యంలో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించాలని వారు అన్ని రంగాల్లో రాణించడానికి తోడ్పాటునివ్వాలని కోరారు. భ్రూణ హత్యలు చేయరాదని, ఆడపిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగివుండాలి

ములకలచెరువు: బాలికలు చట్టాలపై అవగాహన కలిగివుండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అల్తాఫ్‌బాను అన్నారు. మంగళవారం కళాశాలలో జాతీయ బాలికదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు దిశ, ఫోక్సో చట్టాలపై అవగాహన నిర్వహించారు. సమాజంలో ఎదగాలంటే బాలికలకు చదువు చాలా ముఖ్యమని సూచించారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

కలకడ : బాలికల సంరక్షణ ప్రభుత్వంతో పాటు అందరి బాధ్యత అని జిల్లా ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ శేషగిరి అన్నారు. మంగళవారం జాతీయ బాలికా దినోవత్సం సందర్భంగా కలకడ కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఎస్ఓ కవిత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. బాలికలు అన్ని రంగాలలో రాణించి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున, ఎంపీహెచ్ఈఓ వెంకటేశు, సూపర్‌వైజర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది రఫీ తదితరులు పాల్గొన్నారు.

బి.కొత్తకోట: జాతోయ బాలికా దినోత్సవాన్ని మంగళవారం స్థానిక కేజీబీవీ కళాశాలలో నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హిజాద్‌ప్యారీ, గౌరీదేవి మాట్లాడుతూ బాలికల విద్య కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

తంబళ్లపల్లె: మండలంలోని కోసువారిపల్లెలో వెలసిన శ్రీప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో నాలుగు రోజులుగా టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిసున్నారు. మంగళవారం అర్చకులు క్రిష్ణప్రసాద్‌బటార్, రాఘవేంద్రస్వామి, రమేష్‌బాబులు శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారిని ముత్యపు పందిరి, సింహ వాహనాలపై కనువిందుగా అలంకరణ చేశారు. పూజలు, అభిషేకాల అనంతరం భక్తులకు దర్శనంక ల్పించారు. ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ రెడ్డిభాస్కర్, సూపరింటెండెంట్ మునిచంగల్‌రాయులు , రవి తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు అవసరం



మహిళా ప్రజాప్రతినిధులతో సినీనటి రమాప్రభ

మదనపల్లె : మహిళలు నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటే తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని సినీనటి రమాప్రభ అన్నారు. మంగళవారం ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ(ఎఫ్ఈఎస్) ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మహిళా సర్పంచులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సహజవనరుల సారథులు పేరుతో నిర్వహించిన సదస్సుకు సినీనటి రమాప్రభ, క్రీడాకారి మంజులారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎఫ్ఈఎస్ కోఆర్డినేటర్ రాణిరెడ్డి మాట్లాడుతూ మహిళా ప్రజాప్రతినిధుల్లో నాయకత్వ లక్షణాలు, సామర్థ్యాలను పెంపొందించి వారి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని సహజవనరులను పరిరక్షించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో తట్టివారిపల్లె సర్పంచ్ సిద్ధలదీపా, రామాచార్లపల్లె సర్పంచ్ లక్ష్మీదేవి, ఎఫ్ఈ ఎస్ మదనపల్లె ఇన్‌చార్జ్ హసీనా తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ వెలుగులు

- ఎమ్మెల్యే నవాజ్‌బాషా
- 31వవార్డులో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే

మదనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ వెలుగులు నిండాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మంగళవారం పట్టణంలోని 31వవార్డులో కౌన్సిలర్ సింధలూరి రజని ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ప్రజలు ప్రస్తావించిన చిన్నపాటి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నివర్గాల ప్రజలకూ పథకాలను అందించి సంక్షేమ సారథిగా నిలిచారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలు ఒప్పుకుంటేనే వచ్చేవని...ప్రస్తుతం జగనన్న పాలనలో లబ్ధిదారులనే పథకాలు వెతుక్కుంటూ వస్తున్నాయని వివరించారు. ఇలాంటి సుపరిపాలన దీర్ఘకాలం కొనసాగాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నూర్‌ఆజం, రవి, కౌన్సిలర్ మేస్త్రీ శ్రీనివాసులు, ఆర్.వి.శివారెడ్డి, ఎం.వి.రమణ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, కోఆప్షన్‌శారదరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరు రఫీ, సోమశేఖర్‌రెడ్డి, కృష్ణగోపాల్‌నాయక్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

కలికిరి: కలికిరి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్రావాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన అంకాళమ్మ ఆలయంలో అమ్మవారి ప్రతిష్టాపనోత్సవంలో భాగంగా మొదటి రోజు మంగళవారం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి వద్ద భక్తులు అమ్మవారికి పూజలు చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో గణపతి, గంగ, గోపూజ నిర్వహించి, అంకురార్పణం, అమ్మవారి విగ్రహాలకు జల, క్షీరాభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. బుధవారం కళశ మండప స్థాపన, శిఖర కళశ ప్రతిష్టాపన, మహాగణపతి హోమం, సాయంత్రం హోమాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్షయ వ్యాధిగ్రస్తులను ఆదుకోండి

మదనపల్లె : క్షయ వ్యాధిగ్రస్తులను దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మాంజలిదేవి కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో 30 మంది క్షయవ్యాధి రోగులకు పౌష్టికాహారాన్ని ఆస్పత్రి వైద్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం క్షయ వ్యాధి నిర్మూలన కోసం రోగులకు ఉచిత చికిత్సతో పాటు మందులు అందిస్తోందన్నారు. మదనపల్లె టీబీ యూనిట్ పరిధిలో క్షయవ్యాధిగ్రస్తులను ఆరు నెలల పాటు దత్తత తీసుకున్న దాతలు రెండోవార్డు కౌన్సిలర్ ఆర్.వి.శివారెడ్డి, తిమ్మయ్య, హెడ్‌నర్స్‌లు సిబ్బాలవరలక్ష్మి, ప్రేమకుమారి, ఉమామహేశ్వరి, డాక్టర్.రాధిక, డా.కృష్ణ, రెడ్డికుమారి, నాగేశ్వర్‌రెడ్డిలను మెడికల్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ తదితరులు అభినందించారు.

వైఎస్సార్‌సీపీలోనే మైనారిటీలకు సముచిత స్థానం

– మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి

పీలేరు : రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీలోనే ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం లభించిందని మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7న పుంగనూరు నియోజకవర్గం రొంపిచెర్ల మండలంలో ఫ్లెక్సీల చించివేతలో జరిగిన ఘటనలో టీడీపీ కార్యకర్తలు విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారని తెలిపారు. అక్కడున్న సీసీ ఫుటేజీ వీడియో ఆధారంగా పోలీసులు నిష్పక్షపాతంగా దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ప్రశాంతంగా ఉన్న రొంపిచర్లలో మత విద్వేశాలు రెచ్చగొట్టే ధోరణితో టీడీపీ నాయకులు అసత్య ప్రచారం చేయడం హేయమని చర్య అని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రస్తుతం పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న చల్లా బాబురెడ్డి తమ రాజకీయ లబ్ధికోసమే దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మైనారిటీలు 80 శాతం పైగా వైఎస్సార్‌సీపీ వైపు ఉన్నారని, కేవలం వారు ఓటు బ్యాంకు కోసమే మైనారిటీలపై ప్రేమ ఒలకబోస్తున్నారని తెలిపారు. జరిగిన సంఘటనపై వాస్తవాలు నిగ్గు తేల్చడానికి బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో రొంపిచెర్ల ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీమ్, వైఎస్సార్ సీపీ పీలేరు మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షఫీ, వైస్ఎంపీపీలు ఎస్.వి. చలపతి, హరిత, డీసీసీబీ డైరెక్టర్ మస్తాన్, మండల కోఆప్షన్ సభ్యుడు రెడ్డిబాషా, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మిడ్‌లెవల్ వర్కర్లకు శిక్షణ తరగతులు

మదనపల్లె: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న మిడ్‌లెవల్ వర్కర్లకు స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మదనపల్లె డివిజన్‌లోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మిడ్ లెవల్ వర్కర్లుకు శిక్షణ ఇస్తున్నట్లు ప్రత్యేక శిక్షకులు డాక్టర్ రమేష్‌బాబు, రిజ్వాన్, చిన్నరెడ్డప్ప తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మి శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న వైద్యసేవలతో పాటు మరిన్ని వైద్యసేవలు అందించేందుకు సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

న్యాయం చేయాలని బాధితుల నిరసన

మదనపల్లె సిటీ: కుమారుడి మృతిపై సమగ్ర విచారణ చేసి తమకు న్యాయం చేయాలంటూ బాధిత తల్లిదండ్రులు మంగళవారం చిత్తూరు రోడ్డులోని జవహర్ నవోదయ విద్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. రామసముద్రం మండలం పోతరాజుపల్లెకు చెందిన గంగరాజు కుమారుడు దినేష్ కుమార్ (14) స్థానిక నవోదయలో 9వ తరగతి చదువుతూ మైగ్రేషన్ పాలసీలో భాగంగా గత ఏడాది ఆగస్టులో బీహార్‌లోని నవోదయ విద్యాలయానికి వెళ్లాడు. అక్కడ చదువుకుంటూ సెప్టెంబర్‌లో అనుమానస్పదస్థితిలో మృతి చెందాడు. ఈ మేరకు బీహార్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన బిడ్డ మృతి చెంది అయిదు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు న్యాయం చేయలేదని మృతుని తండ్రి వాపోయాడు. మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు ఆరోపించారు. మృతి చెందిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ కాశయ్య మాట్లాడుతూ నవోదయ విద్యాలయ సమితి ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పోస్టుమార్టం నివేదిక రాలేదన్నారు. విషయాన్ని ప్రిన్సిపాల్ తాలూకా పోలీసులకు తెలియజేశారు.

కలిచెర్ల ప్రభాకరరెడ్డి సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దమండ్యం: తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే కలిచెర్ల ప్రభాకరరెడ్డి సేవలు మరువలేనివని నాయకులు, ఆయన అభిమానులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన . ప్రథమ వర్ధంతి సందర్భంగా కలిచెర్లకు సమీపంలోని ఆయన సమాధి వద్ద చిత్రపటాన్ని ఏర్పాటు చేసి వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళిలర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కలిచెర్లలో క్రికెట్, వాలీబాల్ పోటీలను మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుర్రం రమేష్ ప్రారంభించారు. కలిచెర్ల ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సోదరుడు కడప సుధాహరరెడ్డి నివాళిలర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జెడ్పీటీసీ బుక్కే పీరమ్మ, మండల కన్వీనర్ చాంద్‌బాషా, ఆర్‌బీకే సంఘం చైర్మన్ కలిచెర్ల చాను, సర్పంచ్‌లు విశ్వనాధరెడ్డి, బాషా, ఎంపీటీసీ జయరాం, నాయకులు మస్తాన్‌రెడ్డి, కేశవ, తిరుపాల్‌నాయక్, జయరాం, ప్రతాప్‌రెడ్డి, కోట్ల విశ్వనాధరెడ్డి, గుర్రం చంద్ర, శివపురం సుధాకరరెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

బి.కొత్తకోట: మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివద్ధికి కృషి చేసిన కలిచర్ల ప్రభాకర్‌రెడ్డి ప్రజల మనిషి అని వైఎస్సార్‌సీపీ నాయకులు కొనియాడారు. మంళగవారం ఆయన వర్ధంతి సందర్భంగా స్థానిక జ్యోతిచౌక్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు మాజీ ఉప సర్పంచు మాలిక్, మాజీ కోఆప్షన్ అమీర్‌సాబ్, మాజీ ఎంపీటీసీలు వెంకటరెడ్డి, జయభారత్‌రెడ్డి, వంక నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దతిప్పసముద్రం: మండల కేంద్రంలో మంగళవారం పార్టీలకతీతంగా పలువురు మాజీ ఎమ్మెల్యే కలిచెర్ల ప్రభాకర్‌రెడ్డి సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పలువురికి ఆహార పొట్లాలు అందజేసారు. శ్రీనాథ్‌రెడ్డి, వేమారెడ్డి, హరి, శీనా, రియాసత్ అలీఖాన్, చంద్రశేఖర్, వెంకటేశ్వర రెడ్డి, గౌతంరెడ్డి పాల్గొన్నారు.

కనీసవేతనం ఇవ్వాలని అంగన్‌వాడీల నిరసన

మదనపల్లె : అంగన్‌వాడీలకు కనీసవేతనం రూ.26 వేలు ఇస్తూ, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇచ్చి ఫేస్ యాప్ రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు హరీంద్రనాథ్‌శర్మ, డి.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, ప్రాజెక్ట్ కార్యదర్శులు ఆర్.మధు రవాణి, గౌరి, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

వాల్మీకిపురం : సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యూటీ, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వర్కర్లు స్థానిక సీడీపీఓ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. యూనియన్ నాయకులు భూశైలేశ్వరీ, పద్మశ్రీ, చంద్రకళ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ తక్షణమే అంగన్‌వాడీల జీతాను పెంచాలని డిమాండ్ చేశారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల చేయూత



బీరువా, ఇన్వర్టర్‌ను వితరణ చేస్తున్న పూర్వ విద్యార్థులు

కలకడ : పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల చేయూత మరువలేనిదని ప్రధానోపాధ్యాయులు శంకరయ్య అన్నారు. మండలంలోని నడిమిచెర్ల ప్రభుత్వ జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో 1985–86 సంవత్సరం 10వతరగతి పూర్వ విద్యార్థులందరూ కలసి మంగళవారం పాఠశాలకు రూ.లక్ష విలేవచేసే రెండు బీరువాలు, ఇన్వర్టర్ వితరణ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాసులు, యల్లయ్య, సూరి, రంగారెడ్డి, చంద్రమోహన్, పద్మజ, సుధారాణి, నల్లమ్మ, లక్ష్మిదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి

కురబలకోట: యువత మేధస్సుకు పదును పెడితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో సులభం. కంపెనీలు స్థాపించి పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో స్టేట్ చైర్ పర్సన్ డాక్టర్ గీతా రెడ్డి అన్నారు. మంగళవారం అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో హౌటు గ్రూమ్ ఎంటర్ ప్రీనియర్స్ అంశంపై జరిగిన సెమినార్‌లో ముఖ్య అతిథిగా ఆమె ప్రసంగించారు. పోటీ ప్రపంచంలో ఎవరు..ఎక్కడైనా రాణించవచ్చన్నారు. ఇందుకు ప్రతిభ, సమర్థత ఉంటే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చన్నారు. సాంకేతిక యుగంలో అవకాశాలకు కొదవలేదన్నారు. ప్రపంచంతో పోటీ పడవచ్చన్నారు.

స్మశాన దారి సమస్యకు పరిష్కారం

గుర్రంకొండ: మండలంలోని మర్రిపాడు గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా నెలకొన్న స్మశానం దారి సమస్యను ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు పరిష్కరించారు. మెయిన్‌రోడ్డులో నుంచి ఆరుఅడుగుల శాశ్వత దారి కల్పించడంతో దారిస మస్య పరిష్కారమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. మర్రిపాడు నుంచి కలడకు వెళ్లే మార్గంలో 'గత కొన్నేళ్లుగా స్మశానంకు వెళ్లేందుకు దారి సమస్య ఉండేది. మంగళవారం తహసీల్దార్ ఖాజాబీ తన సిబ్బందితో వెళ్లి సదరు వివాదాస్పద భూములను సర్వే చేయించి సమస్యను పరిష్కరించారు.

చిరుధాన్యాల ప్రాముఖ్యతపై చైతన్యం

– జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ

కేవీపల్లె : చిరుధాన్యాల ప్రాముఖ్యతపై చైతన్యం కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ అన్నారు. మంగళవారం కేవీపల్లె రైతు భరోసా కేంద్రం వద్ద చిరుధాన్యాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2023ను చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించినట్లు తెలిపారు. ఏడీఏ వై.వి. రమణరావు, ఏవో శ్రావణి, జెడ్పీటీసీ గజ్జెల శృతి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు జ్యోతి, పీరూ సాహెబ్, పలువురు రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.